క్లుప్తంగా

మామకు మద్దతుగా కోడలి ప్రచారం


ప్రచారం నిర్వహిస్తున్న మహిమ

కావలి: వైఎస్సార్‌సీపీ కావలి ఎమ్మెల్యే అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి మద్దతుగా కోడలు మహిమ పట్టణంలోని 20వ డివిజన్‌లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 20వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి బోగిరి విన్సెంట్, స్వర్ణకుమారి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. కావలి నియోజకవర్గ సమగ్రాభివృద్ధే తన మామ, ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్‌రెడ్డి లక్ష్యమని తెలిపారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గుర్తు ఫ్యాన్‌పై ఓటేసి నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డి, కావలి ఎమ్మెల్యేగా తన మామను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు


మాట్లాడుతున్న ఎంపీపీ వెంకటలక్ష్మమ్మ

వరికుంటపాడు: వేసవిని దృష్టిలో ఉంచుకుని మండలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఎంపీపీ గవదగట్ల వెంకటలక్ష్మమ్మ సూచించారు. మండల సర్వసభ్య సమావేశాన్ని స్త్రీశక్తి భవనంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లోని చేతిపంపులు మరమ్మతులకు గురై ఉంటే గుర్తించి బాగుచేయాలన్నారు. మండలాధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తూ వారికి జవాబుదారీతనంగా పనిచేయాలన్నారు. అనంతరం శాఖల వారీగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటకృష్ణకుమారి, వైస్ ఎంపీపీ చంచల మధు, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉదయగిరిలో విజయ సంకల్పయాత్ర

ఉదయగిరి: మండలంలోని పలు పంచాయతీల్లో వైఎస్సార్‌సీపీ ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి శనివారం విజయ సంకల్పయాత్ర నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ గానుగపెంట ఓబుల్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి ఆర్లపడియ, కృష్ణంపల్లి, దాసరపల్లి, చెరువుపల్లి, చెర్లోపల్లి గ్రామాల్లో యాత్ర సాగుతుందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అనంతసాగరంలో హోమ్ ఓటింగ్



సోమశిల : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 85 ఏళ్లు దాటిన వృద్ధులు, దివ్యాంగులకు నిర్వహించే హోమ్ ఓటింగ్‌ను అనంతసాగరం మండలం బొమ్మవరం అగ్రహారం, సంజీవనగరం, అనంతసాగరం, ఇనగలూరు గ్రామాల్లో శుక్రవారం నిర్వహించారు. మండలంలో 49 మంది హోమ్ ఓటింగ్‌కు దరఖాస్తు చేసు కోగా, తొలిరోజు 13 ఓట్లు వేయించారు. మిగిలిన ఓట్లను రెండు రోజుల్లో పూర్తి చేస్తామని ఎన్నికల సిబ్బంది తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

సంగం : మండలంలోని దువ్వూరు వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వివరాలు..నెల్లూరుకు చెందిన ఓ వ్యక్తి ఎఫ్‌జెడ్ మోటారుసైకిల్‌పై సంగం నుంచి నెల్లూరుకు వెళ్తూ పెట్రోల్ బంక్ సమీపంలో ఎదురుగా నడిచి వస్తున్న వ్యక్తిని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్సై నాగార్జునరెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను హైవే అంబులెన్స్‌లో నెల్లూరుకు తరలించారు.

అప్రమత్తంగా విధులు నిర్వహించాలి

నెల్లూరు(బారకాసు): 2024 సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పోలింగ్ అధికారులు అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వికాస్‌మర్మత్ సూచించారు. శుక్రవారం నగరంలోని డీకేడబ్ల్యూ కళాశాలలో పీఓలు, ఏపీఓలకు నిర్వహించిన శిక్షణ తరగతులను ఆర్వో పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈవీఎంలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు.

మోసాలు, అక్రమాలు కావ్య నైజం

- వైఎస్సార్‌సీపీ కావలి ఎమ్మెల్యే అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి


ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రామిరెడ్డిని సత్కరిస్తున్న మహిళ

కావలి: మోసాలు చేయడం, అక్రమాలకు పాల్పడడం కావలి టీడీపీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి నైజమని, ఆయనో పెద్ద 420 అని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ధ్వజమెత్తారు. పట్టణ పరిధిలోని 16వ వార్డులో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ కావ్య మోసాలు, అక్రమాలపై ఆధారాలు, గణాంకాలతో తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జలదంకి మండలం అన్నవరం ప్రాంతంలో ఎస్సీల కడుపుకొట్టి 150 ఎకరాల్లోని మెటల్‌ను కొల్లగొట్టాడని విమర్శించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా 200 అడుగుల లోతు మేర తవ్వకాలు సాగించి దోపిడీకి పాల్పడడంతో ప్రభుత్వం రూ.150 కోట్ల మేర జరిమానా విధించిందని తెలిపారు. ప్రభుత్వం విధించిన జరిమానాను చెల్లించకుండా కోర్టును ఆశ్రయించి స్టే తెచ్చుకున్న ఘనుడు కావ్య అన్నారు. అక్రమ లేఅవుట్లు వేయడంలోనూ ఆయన దిట్ట అన్నారు. ఒకే స్థలానికి రెండు సర్వే నంబర్లతో రెండేసి బ్యాంకుల్లో లోన్లు తీసుకుని ముంచిన మోసగాడు అని ఆరోపించారు. సూళ్లూరుపేట చెంగాళమ్మ ఆలయానికి సంబంధించిన భూమిని కబ్జా చేసి దానిపై బ్యాంకులో లోన్లు తీసుకున్న దుర్మార్గుడు కావ్య అన్నారు. కావలిలోనూ లేఅవుట్లు వేసి ప్లాట్లు అమ్మేసిన తరువాత మళ్లీ తప్పుడు సర్వే నంబర్లతో బ్యాంకుల్లో లోన్లు తీసుకుని మోసాలకు పాల్పడ్డాడని ఆరోపించారు. చివరకు కావ్య తన సొంత ఇంటిని సైతం భార్యకు గిఫ్ట్‌డీడ్ ఇచ్చినట్లు చూపి సర్వేనంబర్లు మార్చి బ్యాంకుల్లో లోన్లు తీసుకున్నాడని తెలిపారు. తన ఆఫీసుపైన రెండు సర్వే నంబర్లతో లోన్లు తీసుకుని బ్యాంకులను మోసం చేశాడని తెలిపారు. శ్రీనివాసులు అనే వ్యక్తిని భాగస్వామిగా చేసుకుని చనిపోయిన తరువాత అతనికి సంబంధించిన వంద ఎకరాల భూమిని తన పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకుని కావ్య స్వాహా చేశాడని ఆరోపించారు. కావ్య జీవితమంతా మోసాలు, అక్రమాలతోనే ముడిపడి ఉందన్నారు. అటువంటి కావ్య కృష్ణారెడ్డి తనపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గడిచిన 15 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నానని, గెలిచినా ఓడినా కావలి ప్రజలతోనే ఉన్నానని స్పష్టం చేశారు. బెంగుళూరులో వ్యాపారాలు చేసి సంపాదించిన ఆస్తులతో సొంత ఊరైన కావలికి, కావలి ప్రజలకు మేలు చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు.15 ఏళ్ల రాజకీయ జీవితంలో తనపైన చిన్నపాటి అవినీతి ఆరోపణ కూడా రాలేదన్నారు. తనపై ఏడు కేసులు ఉన్నాయని పదే పదే కావ్య కృష్ణారెడ్డి ఆరోపిస్తున్నారని, ఆ కేసులన్నీ టీడీపీ హయాంలో బీద రవిచంద్ర పెట్టించిన కేసులేనని తెలిపారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి కావలి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా విజయసాయిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి కావ్య కృష్ణారెడ్డికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుల పేరం వెంకటేశ్వర్లు, పేరం నాగరాజు, పందిటి కామరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా పనిచేస్తే విజయం సొంతం


నాయకులతో మాట్లాడుతున్న మాజీ ఎంపీ రాజమోహన్‌రెడ్డి

- మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి

సీతారామపురం: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రణాళికాబద్ధంగా పనిచేస్తే విజయం సొంతమవుతుందని మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి అన్నారు. సీతారామపురం మాజీ ఎంపీపీ కల్లూరి జనార్దన్‌రెడ్డి, బాలాయపల్లి సర్పంచ్ వెంకటరెడ్డి వైఎస్సార్‌సీపీ ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. అనంతరం వారు స్థానిక నాయకులతో కలిసి బ్రాహ్మణపల్లిలో మేకపాటి రాజమోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మేకపాటి మాట్లాడుతూ పార్టీ శ్రేణులు ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా అధిక శాతం పోలింగ్ జరిగేలా చూడాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వైఎస్సార్‌సీపీ విజయానికి బాటలు వేయాలని సూచించారు. ఉదయగిరి, ఆత్మకూరులో రాజగోపాల్‌రెడ్డి, విక్రమ్‌రెడ్డి ఎమ్మెల్యేలుగా, నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డి విజయం సాధించడంతో పాటు జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ అధికారం చేపట్టనున్నారని ధీమా వ్యక్తం చేశారు. సీతారామపురం మాజీ జెడ్పీటీసీ దుగ్గిరెడ్డి గురవారెడ్డి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పీసీ అల్లూరురాజు, ఎంపీటీసీ రమణారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు గాజులపల్లి వేణుగోపాల్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పబ్బులేటిపల్లిలో ఆరోగ్య సురక్ష క్యాంపు



సీతారామపురం: మండలంలోని పబ్బులేటిపల్లిలో ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. వైద్య సిబ్బంది 277 మందికి బీపీ, షుగర్, కంటి, గళ్ల, తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఎంపీడీఓ అబ్దుల్‌కలాం ఆజాద్ వైద్యశిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. ఆరోగ్య సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్యులు స్వప్నారెడ్డి, షబాన, అన్వేష్, స్థానిక వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల శిక్షణా తరగతుల పరిశీలన

ఉదయగిరి: స్థానిక మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాలలో పీఓ, ఏపీఓలకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను అసిస్టెంట్ కలెక్టర్ సంజనాసిన్హా శుక్రవారం పరిశీలించి తగిన సూచనలు ఇచ్చారు. అనంతరం బీసీ బాలికల వసతి గృహంలో జరుగుతున్న ఈవీఎంల కండీషనింగ్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆర్వో కార్యాలయాన్ని సందర్శించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఉదయగిరి ఆర్వో రాజారమేష్‌ప్రేమ్‌కుమార్, ఏఆర్వో నెహ్రూబాబు, తదితరులు ఉన్నారు.

ఎట్టకేలకు సొంతగూటికి రామిశెట్టి



సీతారామపురం: మండల మాజీ ఉపాధ్యక్షుడు రామిశెట్టి తిరుపతయ్య ఎట్టకేలకు తిరిగి వైఎస్సార్‌సీపీలో చేరారు. మండల కాపు సామాజికవర్గంలో బలమైన నాయకుడిగా గుర్తింపు పొందిన తిరుపతయ్య కొన్ని అనివార్య కారణాలరీత్యా గత కొంతకాలంగా రాజకీయాలకు దూరంగా ఉంటూ తన రియల్ ఎస్టేట్ వ్యాపారానికే పరిమితమయ్యారు. ఈ నేపథ్యంలో తిరుపతయ్య తన అనుచరగణంతో పాటు మాజీ జెడ్పీటీసీ దుగ్గిరెడ్డి గురవారెడ్డి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పీసీ అల్లూరురాజు ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డిని నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కలిసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతయ్య మాట్లాడుతూ త్వరలో జరిగే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల విజయానికి మండల నాయకత్వంతో కలిసి పనిచేస్తామని పేర్కొన్నారు.

వృద్ధుల ఉసురు చంద్రబాబుకు తప్పదు

కావలి: వృద్ధులకు ఇంటి వద్దే పెన్షన్లు ఇవ్వకుండా అడ్డుకుని ఎండలకు తిప్పుతూ వారి ఉసురు తీసుకుంటున్న చంద్రబాబుకు ఓటమి తప్పదని సామాజిక కార్యకర్త సీ శారద శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి నెలా వృద్ధులు, దివ్యాంగులకు వలంటీర్లు ఇంటి వద్దే పెన్షన్లు అందజేసేవారని గుర్తుచేశారు. ఎన్నికల సమయంలో వలంటీర్ల ద్వారా పెన్షన్లు పంపిణీ చేస్తే లబ్ధిదారులంతా వైస్సార్‌సీపీకే ఓటేస్తారని భయపడిన చంద్రబాబు తనకు మద్దతుగా ఉండే నిమ్మగడ్డ రమేష్ ద్వారా ఈసీకి ఫిర్యాదు చేయించి అడ్డుకున్నారని తెలిపారు. గత నెలలో సచివాలయాలు, ఈ నెలలో బ్యాంకుల చుట్టూ వృద్ధులను తిప్పుతూ వారి ప్రాణాలు పోవడానికి కారకులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓటమి భయంతో ఈ పాపానికి ఒడిగట్టిన చంద్రబాబుకు పెన్షన్ లబ్ధిదారుల ఓట్లు పడవని, ఓటమి తప్పదన్నారు.

వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించండి


కావలి: ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఆదిలక్ష్మి


బిట్రగుంట: బోగోలులో..

కావలి: కావలి నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి కోరారు. శుక్రవారం ఆమె తన భర్తకు మద్దతుగా సర్వాయపాళెం పంచాయతీ పరిధిలోని అలిగుంటపాళెం, కోనేటివారిపాళెం, పెద్దదిన్నెవారిపాళెం గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డి, కావలి ఎమ్మెల్యేగా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బిట్రగుంట: బోగోలు మేజర్ పంచాయతీలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి విస్తృత ప్రచారం నిర్వహించారు. పంచాయతీ పరిధిలోని అరవపాళెం, కుమ్మరవీధి, బృందావనం, తదితర ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి కావలి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, నెల్లూరు ఎంపీగా వేణుంబాక విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, ఎంపీపీ మేకల సుజాత, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, సర్పంచ్ పందిపాటి అనిత, ఎంపీటీసీ మందా కౌసల్య, మండల యువత అధ్యక్షుడు మేకల శ్రీనివాసులు, కళ్యాణ్ కుమార్, అంతరాజ్, ఆర్కే, తదితరులు పాల్గొన్నారు.

సొంతగూటికి చేరిన 60 కుటుంబాలు


పార్టీలోచేరిన వారితో విష్ణు, మన్నెమాల

అల్లూరు: మండలంలోని పురిణిలోని ఎస్సీ, బీసీ కాలనీలకు చెందిన 60 కుటుంబాలు శుక్రవారం తిరిగి వైఎస్సార్‌సీపీలో చేరాయి. పురిణి వైఎస్సార్ సీపీ నాయకుడు తాండ్ర మల్లి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నెల్లూరు లోక్‌సభ పరిశీలకుడు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకుడు మన్నెమాల సుకుమార్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ టీడీపీ నాయకులు మాయమాటలు చెప్పి కండువాలను కప్పారని, పొరపాటును తెలుసుకుని మేలు చేసిన వైఎస్సార్‌సీపీకి ద్రోహం చేయలేక తిరిగి సొంత గూటికి చేరమని తెలిపారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో కావలి ఎమ్మెల్యేగా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డిని గెలిపించుకునేందు తమ వంతు కృషి చేస్తామన్నారు. పార్టీ నాయకులు దండా కృష్ణా రెడ్డి, నీలం సాయికుమార్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

మేకపాటిని దీవించండి


కలిగిరిలో ప్రచారం నిర్వహిస్తున్న నిహారికరెడ్డి, అభిషేక్‌రెడ్డి

కలిగిరి: వైఎస్సార్‌సీపీ ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి మద్దతుగా కుటుంబసభ్యులు కలిగిరి పంచాయతీలో శుక్రవారం విస్తృతంగా ప్రచారం చేశారు. మేకపాటి కుమారుడు అభినవ్‌రెడ్డి సతీమణి నిహారికరెడ్డి, చిన్నకుమారుడు అభిషేక్‌రెడ్డి ఇంటింటికి తిరిగి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి నెల్లూరు ఎంపీగా వేణుంబాక విజయసాయిరెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యేగా రాజగోపాల్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ పాలూరు మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి, సర్పంచ్ రాగి దివ్య, ఉపసర్పంచ్ పాలూరు కొండారెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి నేతల క్యూ


మేకపాటిని సత్కరిస్తున్న పార్టీలో చేరిన మాజీ ఎంపీపీ జనార్దన్‌రెడ్డి

- టీడీపీలో ఇమడలేక సొంతగూటికి చేరుకుంటున్న నేతలు
- మొన్న మాజీ ఎంపీపీ చేజర్ల.. నేడు మరో మాజీ ఎంపీపీ జనార్దన్‌రెడ్డి

ఉదయగిరి: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో టీడీపీ గ్రాఫ్ రోజురోజుకు పతనం అవుతోంది. ఆ పార్టీ నుంచి పెద్ద సంఖ్యలో నేతలు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలోకి వలసలు వస్తున్నారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి టీడీపీలోకి వెళ్లిన సమయంలో ఆయనతో ఉన్న సన్నిహితంతో కొందరు వైఎస్సార్‌సీపీ నేతలు పార్టీ మారారు. అయితే ఆ పార్టీలో ఇమడ లేమని కొద్ది రోజుల్లోనే తెలుసుకున్నారు. ఈ తరుణంలో నెల్లూరు పార్లమెంట్ వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా వేణుంబాక విజయసాయిరెడ్డి రాకతో పరిస్థితి ఒక్కసారి మారిపోయింది. అనేక మంది టీడీపీ నేతలు, కార్యకర్తలు వైస్సార్‌సీపీలోకి క్యూ కట్టారు. వేమిరెడ్డి వెంట టీడీడీలోకి వెళ్లిన వైఎస్సార్‌సీపీ నేతలు సైతం సొంత గూటికి రావడం ప్రారంభించారు. గత నెల 14న ఉదయగిరి మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి విజయసాయిరెడ్డి సమక్షంలో తిరిగి సొంతగూటికి చేరారు. ఆయనతో పాటు ఆయన ముఖ్య అనుచరులు పెద్ద సంఖ్యలో వైఎస్సార్‌సీపీలో చేరారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేజర్లకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తూ కావలిలో పార్టీ రెండో పరిశీలకుడుగా నియమించారు. ఈ క్రమంలో తన ముఖ్య అనుచరుడు సీతారామపురం మాజీ ఎంపీపీ నేలటూరు అబ్రహంను ఇటీవల మేకపాటి రాజారెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేర్పించారు. తాజాగా సీతారామపురం మాజీ ఎంపీపీ కల్లూరు జనార్దన్‌రెడ్డి శుక్రవారం తిరిగి మేకపాటి రాజారెడ్డి సమక్షమంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. దుగ్గిరెడ్డి గురువారెడ్డి, అల్లూరు రాజు తదితర నేతలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వలసలు

ఉదయగిరిలో వైఎస్సార్ సీపీ జెండా ఎగుర వేయడం ఖాయం అని తేలిపోవడంతో అనేక మంది టీడీపీ నేతలు,కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలోకి 'క్యూ' కడుతున్నారు. నియోజకవర్గంలో ఏదో ఒక మండలం నుంచి ప్రతి రోజూ మేకపాటి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో పెద్ద సంఖ్యలో టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారు. ఎన్నికల దగ్గర పడేకొద్ది వలసలు మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది.

ఆర్యవైశ్యులకు అండగా రామిరెడ్డి


మాట్లాడుతున్న శ్రీనివాసరావు

కావలి: పట్టణంలోని ఆర్యవైశ్యులు, వ్యాపారులకు అండగా నిలిచి వాణిజ్య రంగాభివృద్ధికి కృషి చేసింది ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాత్రమేనని ఆర్యవైశ్య నాయకుడు బొగ్గవరపు శ్రీనివాసరావు పేర్కొన్నారు. కావలిలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కావలిలో వాణిజ్య రంగాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో ఆర్యవైశ్యులు, వ్యాపారులకు ఎమ్మెల్యే రామిరెడ్డి వెన్నుదన్నుగా నిలిచారని తెలిపారు. వస్త్ర, బంగారు, ఫలసరుకుల హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులతో పాటు చిరువ్యాపారులకు అనేక సందర్భాల్లో అధికార యంత్రాంగం నుంచి ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఎమ్మెల్యే మద్దతుగా నిలిచారని వివరించారు. ఇటీవల కాలంలో బయట నుంచి వచ్చిన బడా వ్యాపారులు కావలిలో షోరూంలు తెరుస్తున్న పెద్దపెద్ద వ్యాపారుల కారణంగా స్థానిక వస్త్రవ్యాపారులు ఇబ్బందులు పడుతుండగా అధికారులతో మాట్లాడి వారికి అనుమతులు ఇవ్వకుండా చర్యలు చేపట్టారని గుర్తుచేశారు. కోవిడ్ సమయంలో లాక్‌డౌన్ కారణంగా చిరువ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే అధికారులతో మాట్లాడి ప్రత్యేకంగా అనుమతులు ఇప్పించారని తెలిపారు. ఆర్యవైశ్య నాయకుడు శ్రీరాం మాల్యాద్రిని కొండబిట్రగుంట బిలకూట క్షేత్రం ఆలయ కమిటీకి చైర్మన్ చేసిన ఘనత రామిరెడ్డిదేన్నారు. ప్రసన్న వేంకటేశ్వరస్వామికి రెండుసార్లు సేవ చేసుకునే అవకాశం కల్పిస్తే శ్రీరాం మాల్యాద్రి ఎన్నికల సమయంలో పార్టీ మారడం విడ్డూరంగా ఉందన్నారు. ఎవరు ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా కావలి ఆర్యవైశ్యులు వివేకవంతులని, తమకు అన్ని రకాలుగా అండగా నిలిచిన రామిరెడ్డిని ఎమ్మెల్యేగా, విజయసాయి రెడ్డిని ఎంపీగా గెలిపించుకుంటారని స్పష్టం చేశారు.

సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు


సీతారామపురం: ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ


ఉదయగిరిలో..


కొత్తపాళెంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

సీతారామపురం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుతో పేదల జీవితాల్లో వెలుగులు నింపిందని ఎంపీపీ చింతంరెడ్డి పద్మావతి పేర్కొన్నారు. దేవమ్మచెరువు పంచాయతీలో శుక్రవారం ఆమె ఇంటింటి ప్రచారం చేపట్టారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా గడపగడపకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. 14ఏళ్లు సీఎంగా పనిచేసిన చంద్రబాబు ప్రజలకు ఒక్క మంచి కూడా చేయలేదన్నారు. అలాంటి వ్యక్తిని నమ్మి ఓట్లేస్తే మన జీవితాన్ని మనమే నాశనం చేసుకున్నవారమవుతామన్నారు. జగనన్నతోనే సంక్షేమ రాజ్యం సాధ్యమని, మళ్లీ జగనన్నను గెలిపించుకుంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు.ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో నెల్లూరు ఎంపీగా విజయ సాయిరెడ్డిని, ఉదయగిరి ఎమ్మెల్యేగా రాజగోపాల్ రెడ్డిని ఫ్యాన్‌గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. పార్టీ మండలాధ్యక్షుడు చింతంరెడ్డి సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షుడు బసిరెడ్డి కృష్ణారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ మాబయ్య, అయ్యవారిపల్లి సర్పంచ్ దుర్గాప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు లకిడి బ్రహ్మయ్య, పాలకొలను వెంకటరెడ్డి, సొసైటీ డైరెక్టర్ తిరుపాలు, తదితరులు పాల్గొన్నారు.

మేలు చేసిన ప్రభుత్వాన్ని గెలిపించండి

ఉదయగిరి: పట్టణంలోని కరీమావీధి, కోళ్లవీధి, చిన్నమసీదు ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు శుక్రవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రజలకు మంచి చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు ఎంపీగా వేణుంబాక విజయసాయిరెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఉపసర్పంచ్ ముర్తుజాహుస్సేన్, జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ గడియాల్సి యస్దాని, మండల కోఆప్షన్ సభ్యుడు సుభాని, వార్డు సభ్యుడు ఉప్పుటూరి శ్రీను, యస్దాని, బేబి, దాదాభాయ్, రమణ, నాసర్, దస్తగిరి, జిలానీ, పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని గెలిపించండి

జలదంకి: మండలంలోని కొత్తపాళెంలో వైఎస్సార్‌సీపీ నాయకులు శుక్రవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. సర్పంచ్ చేరెడ్డి మస్తాన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఉదయగిరి ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజ్జం ఉదయ్‌భాస్కర్‌రెడ్డి, జ్యోతిరామచంద్రారావు, గునపాటి రమేష్‌రెడ్డి, ఆవుల రాఘవరెడ్డి, లోకిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, ఉదయగిరి వెంకటకృష్ణ, మాలకొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

మేకపాటిపై అనుచిత వ్యాఖ్యలు తగవు


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఉదయగిరి : వైఎస్సార్‌సీపీ ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డిపై టీడీపీ నాయకుడు ఆనం వెంకటరమణారెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఉదయగిరిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మచ్చలేని మేకపాటి కుటుంబంపై అర్థరహిత ఆరోపణలు చేయడం సరికాదన్నారు. 40 ఏళ్ల రాజకీయ చరిత్ర కలిగిన మేకపాటి కుటుంబాన్ని విమర్శించే ముందు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందన్నారు. అనంతరం సంజీవరాజుపల్లికి చెందిన పలువురు గ్రామస్తులు తాము వైఎస్సార్‌సీపీలోనే కొనసాగుతున్నామని, టీడీపీకి, తమకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు మూలె వినయ్‌రెడ్డి, జీ ఓబుల్‌రెడ్డి, జీ శ్రీనివాసులురెడ్డి, అక్కుల్‌రెడ్డి, కల్లూరి వెంకటేశ్వర్లురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆత్మకూరు : ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని జేఆర్‌పేట, ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా, అభిరామ్ ఆస్పత్రి ఏరియా ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల దృష్ట్యా శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని టౌన్ ఏఈ మన్మధరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

విధుల్లో జాగ్రత్తగా ఉండాలి

• జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్



మాట్లాడుతున్న సేతు మాధవన్

కోవూరు : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అధికారులు తమ విధుల్లో జాగ్రత్తగా ఉండాలని జాయింట్ కలెక్టర్, కోవూరు రిటర్నింగ్ అధికారి సేతు మాధవన్ పేర్కొన్నారు. కోవూరు తహసీల్దార్ కార్యాలయ ఆవరణలోని పాఠశాలలో పోలింగ్ సిబ్బందికి నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని తెలియజేశారు. జేసీ వెంట జిల్లా రెవెన్యూ అధికారి లవన్న, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ



పొదలకూరు : క్రోధి నామ సంవత్సర త్రైత సిద్ధాంత ఉగాది క్యాలెండర్‌ను పట్టణంలోని సర్కిల్ కార్యాలయంలో ఇన్‌స్పెక్టర్ ఆర్.రాంబాబు, ఎస్సై రామకృష్ణ శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పొదలకూరు కమిటీ అధ్యక్షుడు పెంచలనర్సయ్య, సభ్యులు కొండయ్య, కృష్ణయ్య, సరోజనమ్మ, షకీలా, శేషాద్రి, పద్మమ్మ, నరసారెడ్డి, భాగ్యమ్మ, సుధాకర్ ఆచారి, పెంచలయ్య, కిరణ్, హరి, కిశోర్ పాల్గొన్నారు.

ఆంక్షలతో ప్రజలకు ఇబ్బందులు



కేవీఆర్ పెట్రోల్ బంక్ వద్ద బాణసంచా పేలుళ్లు

నెల్లూరు(క్రైమ్): ఎన్నికల ప్రచారంలో భాగంగా నెల్లూరులో టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పర్యటించిన నేపథ్యంలో ఆంక్షలతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సాయంత్రం 6.15 గంటలకు కేవీఆర్ పెట్రోల్ బంక్ వద్ద నుంచి నర్తకి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించాల్సి ఉండడంతో మధ్యాహ్నం నుంచే ఆ వైపుగా రాకపోకలు నిలిపివేశారు. మరోవైపు ఆర్టీసీ వైపు నుంచి కేవీఆర్ పెట్రోల్ బంక్ వైపు వచ్చే రహదారిలో రాకపోకలు అనుమతించినప్పటికీ ప్రజలు గుంపులు గుంపులుగా రోడ్లపైనే ఉండడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ముందస్తు సమాచారం లేకుండా రాకపోకలు నిలిపివేయడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తప్పలేదు.

నడిరోడ్డుపైనే బాణసంచా

ర్యాలీ సందర్భంగా నడిరోడ్డుపైనే బాణసంచా భారీగా కాల్చగా అవి ర్యాలీకి విచ్చేసిన వారిపై పడడంతో పరుగులు తీశారు. ప్రధానంగా కేవీఆర్ పెట్రోల్ బంక్ సెంటర్, గాంధీబొమ్మ పెట్రోల్ బంక్‌కు సమీపంలో బాణసంచా పెద్ద ఎత్తున కాల్చారు. నిప్పురవ్వలు ఎగిరి పెట్రోల్ బంక్ వద్ద పడడంతో అక్కడున్న సిబ్బంది వాటిని వెంటనే ఆర్పివేశారు. పెట్రోల్ బంక్‌ల వద్ద బాణసంచా కాల్చరాదని నేతలకు తెలియకపోయినా, అక్కడున్న పోలీసు అధికారులు సైతం పట్టించుకోకపోవడం గమనార్హం.



బారికేడ్లతో మూసివేసిన రహదారి

ప్యాకేజీ నేతలకు గుణపాఠం చెప్పాలి



పాతజంగాలపల్లిలో ఎడ్లబండిపై నుంచి రోడ్‌షో చేస్తున్న మేకపాటి విక్రమ్‌రెడ్డి

• ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరు రూరల్ : విలువలకు తిలోదకాలు వదిలి ప్యాకేజీకి అమ్ముడుపోయిన నాయకులకు రానున్న ఎన్నికల్లో తమ ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని పాతజంగాలపల్లి నుంచి అశ్వనీపురం, నువ్వూరుపాడు, ఎస్సీకాలనీ, దేపూరు, బండారుపల్లిలో ఆయన శుక్రవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డికి ఘన స్వాగతం లభించింది. పాతజంగాలపల్లిలో వైఎస్సార్‌సీపీ నేత గడ్డం శ్రీనివాసులురెడ్డి, ఆయన సోదరుడు విజయ్‌భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎడ్లబండిపై జనసందోహం మధ్య ప్రచారం చేశారు. ముస్లింలు అధికంగా ఉన్న అశ్వనీపురంలో మహిళలు బయటకు వచ్చి ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. స్థానిక శ్రీవెంకటేశ్వర ప్రజావైద్యశాల ఎండీ డాక్టర్ ప్రణీత్ చిన్నారులతో కలిసి ఎమ్మెల్యేతో సెల్ఫీలు దిగారు. నువ్వూరుపాడులో స్థానికుల నుంచి అఖండ స్వాగతం లభించింది. దేపూరు, బండారుపల్లిలో వైఎస్సార్‌సీపీ నేతలు రఘురామిరెడ్డి, దయాకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. బండారుపల్లిలో బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి, కోనేపల్లి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్ష నేతల మాటలు నమ్మి మోసపోవద్దని, చెప్పింది చేసే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో స్థానిక నాయకులు సోమవరపు సుబ్బరాయుడు, సిద్ధం పెంచల నరసయ్య, ఆంధ్రా రాజారెడ్డి, సోమవరపు దశరథరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ అమెరికా శాఖ అధ్యక్షుడు సురేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో ముస్లింల చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన మైనార్టీ యువకులతో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరురూరల్ : మండలంలోని కరటంపాడుకు చెందిన టీడీపీ మద్దతుదారులుగా ఉన్న పలువురు మైనార్టీ యువకులు శుక్రవారం ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. మండలంలోని నాగులపాడులో జేసీఎస్ మండల కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర ఆధ్వర్యంలో వారికి ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పారు. సమీద్‌బాషా, షారు, జమురుల్లా, అక్బర్‌అలీ, మీరామొహిద్దీన్, ఇమ్రాన్, పాపి తదితరులు ఉన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి..

సోమశిల : అనంతసాగరం మండలం బొమ్మవరంలో సర్పంచ్ లక్ష్మీదేవి సమక్షంలో టీడీపీ వార్డు సభ్యుడు పి.చిట్టిబాబు శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

వైఎస్సార్‌సీపీకే విశేషాదరణ

సంగం : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమంతో వైఎస్సార్‌సీపీకి విశేష ప్రజాదరణ లభిస్తోందని, ప్రతి ఇంటి వద్ద ప్రజలు ఎంతో ఆప్యాయంగా పలకరిస్తున్నట్లు దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి సతీమణి శ్రీకీర్తి పేర్కొన్నారు. మండల కేంద్రమైన సంగంలోని హరిజనవాడ, దొమ్మరిపాళెం, రెడ్డిగారివీధి, బలిజపాళెం, ముదిరాజుపాళెం, శివాజీసెంటర్‌లలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను అందజేశారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి విక్రమ్‌రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కంటాబత్తిన పద్మావతమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు రావుల లక్ష్మీప్రసాద్‌గౌడ్, మాజీ మండల కన్వీనర్ కంటాబత్తిన రఘునాథరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు పందిళ్లపల్లి శివకుమార్‌రెడ్డి, మైనారిటీ నేత నయామున్నీసా, నేతలు జనార్దన్‌రెడ్డి, శివ, రామారావు, వేణు, శివ, జహంగీర్ పాల్గొన్నారు.



ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తున్న శ్రీకీర్తి

ప్రశాంత ఎన్నికలే లక్ష్యం



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ

మనుబోలు : ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యమని నెల్లూరు రూరల్ డీఎస్పీ వీరాంజనేయరెడ్డి అన్నారు. మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన మడమనూరు, వీరంపల్లిలో పోలింగ్ కేంద్రాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. అక్కడి పరిస్థితులపై స్థానికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు స్థానికులు సహకరించాలని కోరారు. ఆయన వెంట మనుబోలు ఎస్సై అజయ్‌కుమార్ ఉన్నారు.

మాజీ రాష్ట్రపతికి ఘన నివాళి

నెల్లూరు(వీఆర్సీసెంటర్): మాజీ రాష్ట్రపతి జాకీర్‌హుస్సేన్ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం ఆయనకు పలువురు ఘన నివాళులర్పించారు. నగరంలోని వెంకటేశ్వరపురం సెంటర్‌లో ఉన్న జాకీర్‌హుస్సేన్ కాంస్య విగ్రహానికి ఆవాజ్ కమిటీ, సీపీఎం, కాంగ్రెస్ పార్టీల నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ జిల్లా కార్యదర్శి రషీద్, సీపీఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రసాద్‌రావు, రియాజ్, షబీర్, రహంతుల్లా, కరిముల్లా, మొహియుద్దీన్, విక్టర్, తదితరులు పాల్గొన్నారు.

అనంతసాగరంలో హోమ్ ఓటింగ్

సోమశిల : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 85 ఏళ్లు దాటిన వృద్ధులు, దివ్యాంగులకు నిర్వహించే హోమ్ ఓటింగ్‌ను అనంతసాగరం మండలంలోని బొమ్మవరం అగ్రహారం, సంజీవనగరం, అనంతసాగరం, ఇనగలూరు గ్రామాల్లో శుక్రవారం నిర్వహించారు. మండలంలో మొత్తం 49 ఓట్లు ఉండగా 13 ఓట్లు పూర్తి చేశామని, ఒకరు డోర్ లాక్ చేసి ఉండగా మిగిలిన ఓట్లు రెండు రోజుల్లో పూర్తి చేస్తామని వివరించారు.



ఓటింగ్ సామగ్రిని తీసుకొస్తున్న అధికారులు

వైఎస్సార్‌సీపీలోనే కొనసాగుతాం



వైఎస్సార్‌సీపీలో చేరిన రాజవోలు నాయకులు

ఆత్మకూరు : ఏఎస్‌పేట మండలం రాజవోలు గ్రామానికి చెందిన కొందరు టీడీపీ నేతలు వైఎస్సార్‌సీపీ సానుభూతిపరులకు బలవంతంగా టీడీపీ కండువాలు కప్పి చేరికలంటూ ప్రకటించుకున్నారు. అయితే ఇది ఇష్టం లేక వారు శుక్రవారం ఆత్మకూరు పట్టణంలోని ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డిని కలిసి తాము వైఎస్సార్‌సీపీలోనే కొనసాగుతామని స్పష్టం చేశారు. దీంతో ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు జి.శ్రీనివాసులు, బొమ్మిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, అంబటి కోటిరెడ్డి, సుధీర్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

వదంతులు నమ్మొద్దు

• ఆర్డీఓ మధులత



మాట్లాడుతున్న ఆర్డీఓ మధులత

ఆత్మకూరు : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆత్మకూరు నియోజకవర్గంలో హోమ్ ఓటింగ్ ప్రశాంతంగా జరిగిందని, దీనిపై వస్తున్న వదంతుల్లో వాస్తవం లేదని ఆత్మకూరు ఎన్నికల ఆర్వో, ఆర్డీఓ కె.మధులత అన్నారు. పట్టణంలోని తన కార్యాలయంలో సీఐ రవి నాయక్‌తో కలిసి శుక్రవారం రాత్రి విలేకరుల సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో హోమ్ ఓటింగ్ కోసం నమోదు చేసుకున్న వృద్ధులు, దివ్యాంగుల ఇళ్ల వద్దనే ఓటింగ్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. మైక్రో అబ్జర్వర్, ఒక అసిస్టెంట్, ఎన్నికల సిబ్బంది ఈ ప్రక్రియ చేస్తున్నట్లు తెలియజేశారు. దీనిని వీడియో షూట్ కూడా చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు జరగవని, వదంతులు నమ్మవద్దని కోరారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

సంగం : మండలంలోని దువ్వూరు వద్ద నడిచి వెళ్తున్న ఓ వ్యక్తిని బైక్ ఢీకొని ఇరువురు తీవ్రంగా గాయపడిన ఘటన నెల్లూరు– ముంబై జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి జరిగింది. నెల్లూరుకు చెందిన ఓ వ్యక్తి ఎఫ్‌జెడ్ బైక్‌లో సంగం వైపు నుంచి నెల్లూరుకు వెళ్తుండగా పెట్రోల్ బంక్ సమీపంలో ఎదురుగా వస్తున్న వ్యక్తిని ఢీకొట్టాడు. దీంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్సై నాగార్జునరెడ్డి క్షతగాత్రులను హైవే అంబులెన్స్‌లో నెల్లూరు వైద్యశాలకు తరలించారు.

జగనన్నతోనే సంక్షేమ పాలన



ఆత్మకూరు పదో వార్డులో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



సోమశిల : అనంతసాగరంలో..

• ముమ్మరంగా ఇంటింటి ప్రచారం

ఆత్మకూరు : సీఎం జగనన్నతోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన సాధ్యమని, ప్రజలు ఆయన్ను ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు, కౌన్సిలర్లు కోరారు. మున్సిపల్ పరిధిలోని పదో వార్డులో కౌన్సిలర్ తుమ్మల త్రివేణి, పార్టీ నేత ఉల్సా పెంచలయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటికీ తిరిగి కరపత్రాలు అందజేశారు. ప్రజలకు అందిన సంక్షేమ పథకాల వివరాలను తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా వేణుంబాక విజయసాయిరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నేతలు పూనూరు రమేష్‌రెడ్డి, విష్ణు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆర్థికాభివృద్ధికి దోహదం

ఆత్మకూరురూరల్ : సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలే పేదలు, దళితుల ఆర్థికాభివృద్ధికి దోహదం చేశాయని న్యాయవాది నందా ఓబులేసు పేర్కొన్నారు. మండలంలోని బసవరాజుపాళెం ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే మే 13న ప్రతిఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నిజమాల నరసింహులు, బూత్ కన్వీనర్ బి.శ్రీనివాసులు, పార్టీ నేతలు కొప్పోలు వెంకటేశ్వర్లు, ఆంధ్రా కాంతారావు, ఆత్మకూరు వెంకటేశ్వర్లు, ఎస్.శ్యామ్, ఎల్.శ్రీనివాసులు, సి.కుమార్, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి

చేజర్ల : మేలు చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఎంపీపీ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి కోరారు. మండల కేంద్రమైన చేజర్లలో శుక్రవారం సాయంత్రం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానికంగా వైశ్య బజార్, తూర్పు వీధి, పడమటి వీధి, దక్షిణ వీధి ప్రాంతాల్లో ప్రచారం సాగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. ఆత్మకూరు ఎమ్మెల్యేగా విక్రమ్‌రెడ్డిని, నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గడ్డం మాలకొండారెడ్డి, సర్పంచ్ ఆవుల వెంకటేశ్వర్లు, వంశీకృష్ణారెడ్డి, దిలీప్‌కుమార్‌రెడ్డి, మస్తాన్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, ఉప సర్పంచ్ పుల్లయ్య, రసూల్ పాల్గొన్నారు.

అనంతసాగరంలో..

సోమశిల : అనంతసాగరం మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ నాయకులు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని పార్టీ కార్యాలయం నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. గ్రామంలోని పీర్‌సాబ్ పేట, గుంత బజార్, బీసీ కాలనీతో పాటు మరికొన్ని కాలనీల్లో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మేకపాటి కుటుంబసభ్యులతో పాటు ఎంపీపీలు పెయ్యల సంపూర్ణమ్మ, బోయళ్ల పద్మజారెడ్డి, నాయకులు బట్రెడ్డి జనార్దన్‌రెడ్డి, సద్దా రవీంద్రరెడ్డి, శోభ, వైస్ ఎంపీపీ సుధాకర్‌రెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు కరిమొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కోటితీర్థం ఎస్సీ కాలనీలో..

చేజర్ల : మండలంలోని కోటితీర్థం ఎస్సీ కాలనీలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి ఎర్రగుంట పెంచలయ్య శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాది నంద ఓబులేసు, పార్టీ నాయకులు కె.కాంతారావు, కె.వెంకటేశ్వర్లు, ఎ.వెంకటేశ్వర్లు, శ్యామ్, శ్రీనివాసులు, కుమార్ రవి, వెంకటరమణ, లింగంగుంట వసంత, కోటి, పెంచలమ్మ, పెంచలరావు తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో..

సంగం : మండల కేంద్రమైన సంగం ముత్తరాశివీధిలో వైఎస్సార్‌సీపీ మాజీ కన్వీనర్ కంటాబత్తిన రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి కరపత్రాలు అందజేసి మే 13న ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ప్రజాప్రతినిధులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు ఉన్నారు.



చేజర్ల మండల కేంద్రంలో..



ఆత్మకూరురూరల్ : బసవరాజుపాళెంలో..



చేజర్ల : కోటితీర్థంలో..

అభినయ ఆర్ట్స్ దశమ వార్షికోత్సవం రేపు



ఆహ్వాన పత్రికలను ఆవిష్కరిస్తున్న రాఘవ, నారాయణరెడ్డి, మురళీమోహన్‌రావు

నెల్లూరు(బృందావనం): నగరంలోని పురమందిరంలో 'అభినయ ఆర్ట్స్' దశమ వార్షికోత్సవం సందర్భంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు అభినయ ఆర్ట్స్ అధ్యక్షుడు, దర్శకుడు, నటుడు సీఆర్ రాఘవ తెలిపారు. నగరంలోని మాగుంట లేఅవుట్‌లో ఉన్న ఆ సంస్థ కార్యాలయంలో దశమ వార్షికోత్సవ ఆహ్వాన పత్రికలను శుక్రవారం వివిధ రంగాలకు, సంస్థలకు చెందిన నిర్వాహకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఆర్ రాఘవ మాట్లాడుతూ సకల కళల సమాహారం, రమ్యమైన నాటక రంగం కోసం అభినయ ఆర్ట్స్ దశాబ్దకాలంగా ఎన్నో నాటకాలను, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించిందన్నారు. తెలుగునాటక రంగంలో ఎంతో సుప్రసిద్ధమైన 'తుపాను' నాటికను రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రముఖ నటులతో ప్రదర్శిస్తున్నామని తెలిపారు. వార్షికోత్సవంలో భాగంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని సావిత్రీబాయిపూలే, జ్యోతిరావు పూలే సంస్మరణ సభ సాయంత్రం 6 గంటలకు నిర్వహిస్తామని తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రముఖ కళాకారులతో సంగీత, నృత్య ప్రదర్శనలు, సంగీత విభావరి, నృత్యపోటీలు నిర్వహిస్తున్నామన్నారు.. విజేతలకు ప్రోత్సాహక బహుమతులు, ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేయడంతోపాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను, ప్రతిభావంతులను సత్కరించనున్నట్లు తెలిపారు. మైఖేల్ ఫౌండేషన్ అధినేత తుంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ సంగీత, నృత్య పోటీల్లో పాల్గొనే ఔత్సాహిక కళాకారులు తమ పేర్లు నమోదు కోసం ఎస్వీ రమణయ్యను 96039 74578 ఫోన్‌నంబర్‌లో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో కళాకారులు, కళాభిమానులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో బుల్లితెర నటుడు శింగంశెట్టి మురళీమోహన్‌రావు, కేతా సుబ్బారావు, ఎ.జయప్రకాష్, దగ్గుపాటి రాధాకృష్ణ, ఎ.మల్లికార్జున పాల్గొన్నారు.